ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి 5

వనపర్తి
జిల్లా వార్తలు
ఆదివారం 31 మార్చి 2024

రంజాన్ వేళలు ఆదివారం(ఇఫ్తార్-6:36)। సోమవారం (సహెర్-4:50)

జిల్లాల వారీగా జాబ్ కార్డులు, కూలీల సంఖ్య
100 రోజులు పని పూర్తయిన కుటుంబాల వివరాలు

జిల్లా	జాబ్ కార్డులు (లక్షల్లో..)	కూలీల సంఖ్య (లక్షల్లో..)	100 రోజులు పని పూర్తయిన కుటుంబాలు
మహబూబ్‌నగర్	1.39	2.30	3829
జోగుళాంబ గద్వాల	1.58	3.34	2155
నాగర్‌కర్నూల్	1.92	3.69	4898
నారాయణపేట	1.12	2.06	1392
వనపర్తి	1.34	2.72	3658



బిగ్ ట్విస్ట్

- వనపర్తి మునిసిపాలిటీలో నాటకీయ పరిణామాలు
- బీఆర్ఎస్‌కు 8 మంది కౌన్సిలర్ల రాజీనామా
- కాంగ్రెస్‌లో చేరతామని వెల్లడి
- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డికి ఝలక్
- ఆయన ఒత్తిడితో ఇటీవలే చైర్మన్, వైస్ చైర్మన్ రిజైన్
- 6న మునిసిపల్ నూతన చైర్మన్ ఎన్నిక.. కాంగ్రెస్‌కు అవకాశం

బీఆర్ఎస్‌కు రాజీనామా ప్రకటించిన కౌన్సిలర్లు



మహబూబ్‌నగర్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వనపర్తి మునిసిపాలిటీలో మూడు నెలలుగా నాటకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. చైర్మన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాసం తీర్మానం నోటీసు అందజేసిన కౌన్సిలర్లను బుజ్జగించి.. చైర్మన్, వైస్ చైర్మన్లతో రాజీనామా చేయించిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డికి కౌన్సిలర్లు ఝలక్ ఇచ్చారు. తాజాగా శనివారం బీఆర్ఎస్ పార్టీకి ఎనిమిది మంది కౌన్సిలర్లు రాజీనామా చేసి.. కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ ఆరున మునిసిపల్ చైర్మన్ ఎన్నికకు ఎన్నికల సంఘం లైన్ క్లియర్ చేయడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దాంతో రెండు నెలలుగా జరుగుతున్న నాటకీయ పరిణామాలు తుది దశకు చేరుకున్నాయి.

18కి చేరనున్న కాంగ్రెస్ బలం

వనపర్తి మునిసిపాలిటీలో 33 కౌన్సిల్ స్థానాలు ఉండగా.. గత ఎన్నికల్లో 25 స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు, బీజేపీ నుంచి ఇద్దరు, టీడీపీ నుంచి ఒకరు గెలిచారు. ఎన్నికలకు ముందు చీర్లసత్యం, విబూది నారాయణ కాంగ్రెస్‌లో చేరగా.. ఎన్నికల తర్వాత బీజేపీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లు రమాదేవి, పద్మ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మొదటి నుంచి టీడీపీ కౌన్సిలర్ మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉంది. ప్రస్తుతం బీఆర్ఎస్ నుంచి ఎనిమిది మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరతామని ప్రకటించడంతో కాంగ్రెస్ బలం 17కు చేరనుండగా, బీఆర్ఎస్ బలం 15 కు పడిపోనుంది. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు 17 మంది కౌన్సిలర్ల మద్దతు అవసరం ఉటుంది. ఎక్స్ అఫిషియో గా ఎమ్మెల్యే, టీడీపీ కౌన్సిలర్ మద్దతుతో కాంగ్రెస్‌కు 18 ఓట్లు వస్తాయి. దీంతో ఏప్రిల్ ఆరున జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మునిసిపాలిటీ పీఠం దక్కించుకునే పరిస్థితులు కచ్చితంగా కనిపిస్తున్నాయి. అలాగే ప్రస్తుతం బీఆర్ఎస్‌లో ఉన్న కౌన్సిలర్లలో మరికొందరు కూడా ఎన్నికలలోపు కాంగ్రెస్‌లో జాయిన్ అయ్యేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.



వనపర్తి మునిసిపల్ కార్యాలయం

ఫలించిన కాంగ్రెస్ గేమ్..

అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన వెంటనే కాంగ్రెస్ పార్టీ పురపాలికలో అవిశ్వాసం గేమ్‌ను మొదలుపెట్టింది. అయితే అసెంబ్లీ ఎన్నికల ముందు, ఆ తర్వాత చేరిన సభ్యులను కలుపుకున్నా.. ఆ పార్టీకి బలం లేకపోయింది. దాంతో అవిశ్వాసం పెట్టేవారికి బీఆర్ఎస్ నుంచి కొంతమంది కౌన్సిలర్లు మద్దతు తెలుపకున్నా.. తమ కౌన్సిలర్లు మద్దతు తెలిపి.. కొత్త చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎన్నుకుంటామని చెప్పింది. కానీ మునిసిపల్ పీఠం బీఆర్ఎస్ నుంచి జారీపోకుండా ఉండటం కోసం మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి శాయశక్తులా ప్రయత్నించారు. దీంతో కాంగ్రెస్ మరో ఎత్తుగడ వేసింది. బీఆర్ఎస్ కౌన్సిలర్లలో కొంతమందితో అవిశ్వాసానికి తెరలేపి.. పార్టీలో అలజడిని సృష్టించింది. ఒకవేళ అవిశ్వాసం పెట్టకూడదని భావిస్తే.. చైర్మన్, వైస్ చైర్మన్లతో రాజీనామా చేయించేలా కౌన్సిలర్లతో మాజీ మంత్రిపై ఒత్తిడి తీసుకువచ్చేలా చేసింది. అందుకే నోటీసు అందజేసిన తర్వాత కూడా అవిశ్వాసం తేదీ ఖరారు చేయడానికి ఆలస్యమయ్యేలా ప్రయత్నాలు చేసింది. కాంగ్రెస్ ఆశించినట్లుగానే ఇటీవల చైర్మన్, వైస్ చైర్మన్ రాజీనామా చేయడంతో ఇక అసలు గేమ్ స్టార్ట్ చేసింది. ఎలాగూ కొత చైర్మన్, వైస్ చైర్మన్‌ను ఎన్నుకోవడం ఖరారు కాగా.. కొంతమంది కౌన్సిలర్లను చేర్చుకోవడం ద్వారా మునిసిపాలిటీ పీఠాన్ని కైవసం చేసుకోనుంది. పైకి వేరేవారు కాంగ్రెస్‌లో చేరతారనే సూచన మేరకు తామే ముందుగా పార్టీ మారుతున్నామని కౌన్సిలర్లు చెబుతున్నప్పటికీ.. మొదటి నుంచీ కాంగ్రెస్ ఆడుతున్న ఆటకు కౌన్సిలర్లంతా సహకరించి ఈ పరిస్థితికి తెచ్చారు. 2014లో కూడా వనపర్తి మునిసిపాలిటీలో ఇదే జరిగింది. కానీ అప్పుడు చైర్మన్‌తోపాటు కొంతమంది కౌన్సిలర్లు పార్టీ మారడంతో అవిశ్వాసం లేకుండానే టీడీపీ పుర పీఠాన్ని కోల్పోయింది.

నాటకీయ పరిణామాలు..

వనపర్తి మునిసిపాలిటీలో మాజీ చైర్మన్ గట్టు యాదవ్, మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ తీరు కౌన్సిలర్లపరంగా మొదటి నుంచి వివాదాస్పదంగానే ఉంది. ఈ నేపథ్యంలో కౌన్సిలర్లు పలుమార్లు సమావేశమై.. వీరిని తొలగించి.. కొత్త వారిని ఎన్నుకోవాలని అల్టిమేటం జారీ చేశారు. కానీ అప్పట్లో బీఆర్ఎస్ అధికారంలో ఉండటం.. మంత్రిగా నిరంజన్‌రెడ్డి ఉండటంతో కౌన్సిలర్లు ఆయన మాట దాటి వెళ్లలేదు. కానీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం, మునిసిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టడానికి అవసరమైన నాలుగేళ్ల గడువు కూడా ముగియడంతో ఇదే అదునుగా కౌన్సిలర్లంతా సమావేశమయ్యారు. దీన్ని గమనించిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి వనపర్తి, హైదరాబాద్‌లో పలు దఫాలుగా చర్చలు జరిపారు. ఒకసారి జరిగిన చర్చల్లో కొత్త చైర్మన్, వైస్ చైర్మన్‌లపై ఏకాభిప్రాయం కుదరకపోవడం, సామాజిక వర్గాల వారీగా కౌన్సిలర్లు విడిపోవడంతో అంతా సద్దుమణిగినట్లయ్యింది. అయితే మొదటి నుంచి చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్‌లపై ఆగ్రహంగా ఉన్న కౌన్సిలర్లు మళ్లీ సమావేశాలు జరిపారు. నిరంజన్‌రెడ్డి సైతం చెప్పినా వినకుండా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు అవిశ్వాసం నోటీసు అందజేశారు. కౌన్సిలర్లు మొదటి నుంచి బీఆర్ఎస్‌లోనే ఉంటామని చెబుతున్నారు. దాంతో సమస్యగా ఉన్న చైర్మన్, వైస్ చైర్మన్‌లతో రాజీనామా చేయించి తమ సభ్యుల మద్దతుతోనే కొత్త చైర్మన్, వైస్ చైర్మన్‌ను ఎన్నుకోవడం ద్వారా పుర పీఠాన్ని కాపాడుకోవచ్చని మాజీ మంత్రి అంచనా వేశారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల చైర్మన్, వైస్ చైర్మన్‌లతో రాజీనామా చేయియించారు. నూతన పాలకవర్గం ఎన్నికకు ఎన్నికల సంఘం ఏప్రిల్ ఆరున లైన్ క్లియర్ చేసింది. మళ్లీ బీఆర్ఎస్ వ్యక్తులే పీఠాన్ని చేపడతారని ఆశించారు. అయితే తాజాగా ఆ పార్టీ కౌన్సిలర్లు రాజీనామా చేసి.. కాంగ్రెస్‌లో చేరతానని ప్రకటించి.. బిగ్ ట్విస్ట్ ఇచ్చారు.

ఉపాధి కూలీలకు
రూ.300 వేతనం

- ప్రస్తుతం రోజూ రూ.272 చెల్లింపు
- కొత్త వేతనం నేటి నుంచి అమలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఐదు లక్షల మంది కూలీలకు లబ్ధి
- ఏప్రిల్ నుంచి జోరందుకోనున్న పనులు
- చెరువుల్లో పూడికతీతతో పెరగనున్న కూలీల సంఖ్య

మహబూబ్‌నగర్, మార్చి 30: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు ఊరట లభించనుంది. కేంద్ర ప్రభుత్వం వారి వేతనాలను పెంచింది. ప్రస్తుతం కూలీలు కొలతల ప్రకారం పని చేస్తే రోజూ రూ.272 చెల్లిస్తున్నారు. ఇకపై రూ.300 చెల్లించనున్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి పెంపుదల అమల్లోకి రానుంది. కూలి పెంపుపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినా.. ఎన్నికల కోడ్‌తో ఆటంకాలు ఏర్పడ్డాయి. దాంతో ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకొని రేపటి నుంచి రూ.300 చెల్లించాలని నిర్ణయించారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పథకంలో చురుగ్గా పనిచేస్తున్న ఐదు లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. వేతనం పెరగడంతో ఎక్కువ మంది కూలీలు పని చేసేందుకు ముందుకు వచ్చే అవకాశం ఉంది. కానీ పేమెంట్‌లలో జరుగుతున్న జాప్యం కారణంగా హాజరయ్యే వారి సంఖ్య తగ్గుతోంది.

16 వేల కుటుంబాలు 100 రోజులు పూర్తి



మునిమోక్షం గ్రామంలో చేపడుతున్న పూడికతీత పనులు

ఉమ్మడి పాలమూరు జిల్లాలో 7.35 లక్షల మందికి ఉపాధి హామీ జాబ్‌కార్డులు ఉన్నాయి. కానీ గడిచిన ఆర్థిక సంవత్సరం 2023-24లో కేవలం 16 వేల కుటుంబాలు మాత్రమే 100 రోజుల పని దినాలు పూర్తి చేసుకున్నాయి. ఇది ఆందోళనకు గురి చేస్తున్న అంశం. సమయానికి డబ్బులు చేతికందకపోవడం, డిమాండ్‌కు తగ్గ పనులు కాకుండా ఇతర పనులను పథకంలో చేయించడం వంటి కారణాలతో కూలీలు పనులపై ఆసక్తి చూపడం లేదని స్పష్టమవుతోంది.

సమ్మర్‌లోనే కాస్త బెటర్

వేసవిలోనే పథకం పనులు జోరందుకుంటాయి. ఏప్రిల్, మే, జూన్ వరకు పనులు బాగా జరిగి.. ఆ తరువాత స్లో అవుతాయి. పథకంలో ఒక కుటుంబానికి ఒక జాబ్‌కార్డు జారీ చేస్తారు. అందులో నలుగురు సభ్యులు ఉంటే నలుగురూ 25 రోజులు పనికి వెళితే ఆ జాబ్‌కార్డుకు 100 రోజుల పనిదినాలు పూర్తవుతాయి. ఆ తరువాత ఆ జాబ్ కార్డులో ఉన్న సభ్యులు పనులకు వెళ్లడానికి అవకాశం ఉండదు. పనులకు వెళ్లే రెగ్యులర్ కూలీలు తొందరగా పనులు చేసుకుని, 100 రోజులు పూర్తి చేసుకుంటుండగా.. మిగతా వారితో పనులు చేయించడం కష్టమవుతోంది. ఏప్రిల్ నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం అవుతున్నందున 100 రోజులు పూర్తయిన వారు కూడా మళ్లీ కొత్తగా పనులకు వస్తారు. దీంతో పనుల్లో వేగం కనిపిస్తోంది. జాబ్‌కార్డుపై 100 రోజులు కాకుండా.. ప్రతీ కూలికి 100 రోజులు పని కల్పిస్తే ఉపాధి పనులు పెద్ద ఎత్తున సాగేందుకు అవకాశం ఉంటుంది.

అటకెక్కిన సమ్మర్ అలవెన్స్‌లు

వేసవిలో ఎండల తీవ్రతకు నేల గట్టిబారుతుంది. పనులు సాగక కూలీలు ఇబ్బందిపడతారు కాబట్టి కూలీ గిట్టుబాటు కాదని సమ్మర్ అలవెన్స్ ఇస్తారు. చేసిన పనికి ఫిబ్రవరిలో 20 శాతం, మార్చి, ఏప్రిల్‌లో 25 శాతం, మేలో 30 శాతం అదనంగా కూలీ చెల్లించేవారు. మూడేళ్లుగా ఈ అలవెన్స్‌లు ఇవ్వడం లేదు. గడ్డపార మొనలకు రూ.5, తాగునీటికి రూ.5 అదనంగా ఇచ్చేవారు. ఎండలు ఎక్కువగా ఉంటే వడదెబ్బ కొట్టే ప్రమాదం ఉన్నందున పని ప్రదేశంలో నీడకోసం టెంట్లు ఇచ్చేవారు. ఇప్పుడు తాగునీటికి రూ.5 మినహా ఇతర అలవెన్స్‌లు ఏవీ ఇవ్వడం లేదు.

ఎండలతో పని వేళల్లో మార్పు

ఎండలు మండుతున్నందున కూలీలు వడదెబ్బ బారిన పడకుండా పని వేళల్లో మార్పులు చేస్తున్నారు. అధికారులు సిబ్బందికి ముందుగానే కొలతలు ఇచ్చి ఉదయం నుంచి 11 గంటలలోపు ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేసుకోవాలని సూచిస్తున్నారు. అప్పటికీ కొలతల ప్రకారం పని కాకుంటే.. సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి పనులకు వెళ్లాలని సూచిస్తున్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున మధ్యాహ్నం వేళల్లో పనులు చేయవద్దని చెబుతున్నారు. ఈ సమ్మర్‌లో చెరువుల్లో పూడికతీత, పంట కాలువల పూడికతీత పనులు చేపడుతున్నారు. ఈ పనులు కొంత సులువుగా ఉండటంతో ఉదయం వేళ పనిచేసుకున్నా కొలతల ప్రకారం కూలీ గిట్టుబాటు అయ్యే అవకాశం ఉంది.

జడ్పీ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం

- కలెక్టర్‌ను కలిసి నోటీసు ఇచ్చిన మహబూబ్‌నగర్ 11 మంది జడ్పీటీసీ సభ్యులు
- ఈనెల 20న సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన చైర్‌పర్సన్
- జూలై 5తో ముగియనున్న సభ్యుల గడువు
- ఆలోగా తీర్మానం ప్రవేశపెడతారా? లేదా అన్న చర్చ



కలెక్టర్‌కు నోటీసు అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యులు

మహబూబ్‌నగర్, మార్చి 30: మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సల్గుటి స్వర్ణాసుధాకర్‌రెడ్డిపై జడ్పీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మానానికి రెడీ అయ్యారు. ఈ మేరకు 11 మంది సభ్యుల సంతకాలతో కూడిన అవిశ్వాస తీర్మానం నోటీసును శనివారం కలెక్టర్ రవి గుగులోత్‌కు కలెక్టరేట్‌లో అందజేశారు. బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన స్వర్ణా సుధాకర్‌రెడ్డి ఈనెల 20 ఆ పార్టీని వీడి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అదే రోజు జడ్పీటీసీ సభ్యులు తన పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరాలని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 14 జడ్పీటీసీ స్థానాలకు గాను అన్ని స్థానాలను బీఆర్ఎస్ గెలుచుకుంది. స్వర్ణాసుధాకర్‌రెడ్డి సొంత మండలం సీసీకుంట జడ్పీటీసీ స్థానం బీసీకి రిజర్వ్ అయ్యింది. దాంతో ఆమె భూత్పూర్ జనరల్ స్థానం నుంచి పోటీ చేసి, విజయం సాధించి జడ్పీ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఆమె పదవీకాలం జూలై ఐదున ముగియనుంది. మరో మూడు నెలల కాలానికి అవిశ్వాస తీర్మానం పెట్టడంపై జిల్లా అంతటా చర్చ సాగుతోంది. పార్టీ మారడంపై ఆగ్రహంగా ఉన్న పార్టీ శ్రేణులు ఆమెను పదవీచుత్యురాలిని చేయాలని అవిశ్వాస అస్త్రం ప్రయోగిస్తున్నారు. కాగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నారన్న విషయం ఆమెకు తెలిసిన వెంటనే పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయాన్ని జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్ళగా.. ఆయన సీఎం దృష్టికి తీసుకెళతానని, రాజీనామా చేయవద్దని చెప్పినట్లు సమాచారం.

మూడు నెలల కాలమే

జడ్పీటీసీ సభ్యుల పదవీ కాలం మూడు నెలల్లో ముగియనుంది. ప్రస్తుతం అంతా ఎంపీ ఎన్నికల హడావిడిలో ఉన్నారు. ఈ సమయంలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతారా? లేక కాలయాపన చేస్తారా? అన్న చర్చ సాగుతోంది. నోటీసు ఇచ్చిన 15-30 రోజుల్లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాల్సి ఉంది. అవిశ్వాస తీర్మానం నెగ్గితే కొత్త చైర్మన్ ఎన్నికకు మళ్లీ నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. ఈ తతాంగం అంతా జరిగే సరికి గడువు కాస్త అయిపోతుంది. కావాలని కాలయాపన చేస్తే తాము కోర్టుకు వెళ్తామని జడ్పీటీసీ సభ్యులు చెబుతున్నారు.

ముగిసిన పది పరీక్షలు

- కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ఆర్‌జేడీ, డీఈవో
- ఏప్రిల్ 3 నుంచి మూల్యాంకనం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, మార్చి 30: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు జరిగాయి. మొత్తం 59 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. ఏడు రోజుల పాటు నిర్వహించిన పరీక్షలకు మహబూబ్‌నగర్ జిల్లాలో రెగ్యులర్, ప్రైవేటుకు సంబంధించి 240 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ పరీక్షలు మరో మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి, గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విద్య, పోలీసు, రెవెన్యూ తదితర శాఖల అధికారులు చర్యలు చేపట్టారు. కలెక్టర్ జి.రవినాయక్ కేంద్రాలను పరిశీలించి, ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, కాపీయింగ్ జరుగకుండా జాగ్రత్తలు చేపట్టాలని నిర్వాహకులను ఆదేశించారు. సెల్‌ఫోన్‌లను కేంద్రాల్లోకి తీసుకెళ్లనివ్వలేదు. కేంద్రాలను ఆర్‌జేడీ విజయలక్ష్మి కూడా పరిశీలించారు. డీఈవో ఎ.రవీందర్‌తో పాటు స్క్వాడ్ బృందాలు కేంద్రాలను నిత్యం తనిఖీ చేశాయి. మొత్తంగా పరీక్షలు ప్రశాతంగా ముగిశాయి. పరీక్షలు ముగియడంతో విద్యార్థులు కేంద్రాల వద్ద కేరింతలు కొడుతూ కనిపించారు. హాస్టళ్లలో ఉన్న వారు ఇళ్లకు వెళ్లారు.

మూల్యాంకనానికి ఏర్పాట్లు

పదో తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకనం ఏప్రిల్ మూడో తేదీ నుంచి ప్రారంభం కానుంది. 11వ తేదీ వరకు కొనసాగనుంది. జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీలో గల గ్రామర్ స్కూల్‌లో మూల్యాంకనం చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే జవాబు పత్రాలు జిల్లా కేంద్రానికి చేరాయి. బందోబస్తు మధ్య జవాబు పత్రాలను భద్రపరిచారు.



వనపర్తి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రం బయట పరీక్ష ప్యాడ్ పట్టుకుని ఎగురుతున్న విద్యార్థినులు



పాన్‌గల్‌లోని పరీక్షా కేంద్రం నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు

జిల్లాల వారీగా పరీక్షలకు హాజరు, గైర్హాజరైన విద్యార్థుల వివరాలు

జిల్లా	మొత్తం విద్యార్థులు	హాజరు	గైర్హాజరు
మహబూబ్‌నగర్	12,791	12,681	50
నాగర్‌కర్నూల్	10526	10501	25
వనపర్తి	6909	6888	21
జోగుళాంబ గద్వాల	7203	7171	32
నారాయణపేట	7678	7654	24



ప్యాడ్లు పైకెత్తి విజయ సూచిక చూపుతున్న విద్యార్థులు

ధాన్యం దొంగిలించే
ముఠా అరెస్టు

- వారి నుంచి 3.40 లక్షలు రికవరీ

పెబ్బేరు, మార్చి 30: వనపర్తి జిల్లాలో రైతుల ధాన్యాన్ని కల్లాల నుంచి దొంగిలించిన ముఠాను పెబ్బేరు పోలీసులు శనివారం బైపాస్ వద్ద పట్టుకున్నారు. ఎస్‌ఐ హరిప్రసాద్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. జడ్చర్ల పట్టణంలోని బాదేపల్లి వీరాశివాజీ నగర్‌కు చెందిన కోయ ప్రయణ్‌రెడ్డి, రోయల రాజు, ఎండీ సమీర్, ఎండీ యాసిన్ నలుగురు ముఠాగా ఏర్పడ్డారు. కల్లాల్లో ఉంచిన రైతుల ధాన్యాన్ని రాత్రి వేళల్లో దొంగిలించి, జడ్చర్లలో అమ్ముతున్నారు. ఈ ముఠా వనపర్తి జిల్లాలోని కొత్తకోట, చిన్నంబావి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో, వీపనగండ్ల, శ్రీరంగాపూర్, పెబ్బేరు మండలంలోని గుమ్మడం, బున్యాదిపురం గ్రామాల్లో దొంగతనం చేశారు. మొత్తం తొమ్మిది చోట్ల ధాన్యాన్ని అపహరించారు. ఏ1 కోయ ప్రయణ్‌రెడ్డి గతంలో లారీ డ్రైవర్‌గా పని చేశాడు. వనపర్తి జిల్లాలోని వివిధ మిల్లుల్లో ధాన్యాన్ని చేరవేసేవాడు. డ్రైవర్ వృత్తిని మానేసి, దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఎండీ సమీర్, ఎండీ యాసిన్ దొంగలించిన వరిని జడ్చర్లలో అమ్మేవారు. వారి నుంచి మూడు లక్షలా 40 వేల నగదును రికవరీ చేశారు. అశోక్ లేల్యాండ్ వాహనాన్ని సీజ్ చేశారు. రికవరీ చేసిన డబ్బులను బాధిత రైతులకు అందజేస్తామని ఎస్‌ఐ చెప్పారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి: మంత్రి జూపల్లి కృష్ణారావు

గద్వాల, మార్చి 30: కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న గ్యారెంటీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి.. నాగర్‌కర్నూల్ పార్లమెంటు గడ్డపై పార్టీ జెండాను ఎగురవేయాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కేఎస్ ఫంక్షన్ హాల్‌లో జడ్పీ చైర్‌పర్సన్ సరిత ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బూత్ లెవల్ కన్వీనర్ల శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో పదేళ్లుగా పాలన నిర్వహించి కొందరి వ్యాపారవేత్తల లాభాపేక్ష కోసం నిర్ణయాలు తీసుకుందని అన్నారు. పేద ప్రజలు, మహిళలు, యువత, రైతులు ఇలా అన్ని వర్గాల ప్రజలను మరింత పేదరికంలోకి నెట్టిందన్నారు. ప్రజల నుంచి పన్నులను వసూలు చేసి, వ్యాపారవేత్తలకు రాయితీలు ఇచ్చిందని చెప్పారు. కర్ణాటక, తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను నెరవేరుస్తున్నాయన్నారు. ఆరు గ్యారెంటీలలో తెలంగాణలో ఇప్పటికే నాలుగింటిని అమలు చేస్తున్నామని వివరించారు. ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీకి ఓట్లు వేయించాలని బూత్ కన్వీనర్లకు చెప్పారు. బీజేపీ వాళ్ల మాటలకు ప్రజలు మోసపోకుండా వారికి అర్థమయ్యేలా వివరించి మల్లు రవి గెలుపునకు కృషి చేయాలని వివరించారు. అభ్యర్థి మల్లు రవి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో 100 రోజుల పాలనలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రాహుల్ ప్రధానమంత్రి అవుతారని అన్నారు. సీడబ్ల్యూసీ మెంబర్ కొప్పుల రాజు, ఏఐసీసీ మెంబర్ రోహిత్ చౌదరీ పలు గ్యారెంటీ పథకాలను ప్రొజెక్టర్ ద్వార వివరించారు. సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి మాజీ, ఎమ్మెల్యే సంపత్‌కుమార్, మాజీ ఎంపీ మందా జగన్నాథ్, మునిసిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, గంజిపేట శంకర్ పాల్గొన్నారు.

రసాభాస

శిక్షణ శిబిరం చివరలో రసాభాస చోటుచేసుకుంది. ఉమ్మడి జిల్లా మాజీ ప్రజా ప్రతినిధి బండారు భాస్కర్ తనకు మైకు ఇవ్వలేదని, తనను స్టేజీమీదకు ఆహ్వానించలేదని అలంపూర్‌కు చెందిన మాజీ ప్రజా ప్రతినిధిపై గరంగరం అయ్యారు. మాటమాట పెరగడంతో తోపులాటకు దారితీసింది. దీంతో సహనం కోల్పోయిన కార్యకర్తలు బండారి భాస్కర్‌ను తోసుకుంటూ మీదకు వెళ్లారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రావడంతో తోపులాటలో భాస్కర్ కిందపడిపోయారు. ఓ కార్యకర్త చేయి చేయి చేసుకున్నారు. స్టేజీ మీద ఉన్న మంత్రి, జడ్పీ చైర్‌పర్సన్, ఏఐసీసీ పెద్దలు మైకులో పదేపదే కలగజేసుకొని హెచ్చరించడంతో కార్యకర్తలు శాంతించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వచ్చింది.



సమావేశంలో మాట్లాడుతున్న జూపల్లి

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...
ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.
మహబూబ్‌నగర్ : 9985411175, 9985403259
నాగర్‌కర్నూల్ : 9985410905
కల్వకుర్తి : 9985403252
వనపర్తి : 9985403242
గద్వాల : 9985403238
నారాయణపేట : 9985411463
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9985411365

భార్యను చంపిన భర్త

వనపర్తి రూరల్, మార్చి 30 : అనుమానంతో విసిగిస్తున్న భార్యను భర్త చంపిన ఘటన వనపర్తి జిల్లా పరిధిలోని ఎద్దులగేరిలో శనివారం చోటు చేసుకుంది. వనపర్తి సీఐ నాగభూషణరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఎద్దులగేరికి చెందిన ఎద్దుల వెంకటేష్(32)కు ఎనిమిదేళ్ల క్రితం పద్మ అలియాస్ మహేశ్వరితో వివాహం జరిగింది. ప్రస్తుతం వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎద్దుల వెంకటేష్ ఇతరులతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడనే అనుమానంతో భార్య మహేశ్వరి అతనితో తరచూ గొడవ పడేది. ఈనెల 15న రాత్రి మళ్లీ భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో వెంకటేష్ భార్య ముఖంపై దిండుతో అదిమిపట్టి ఊపిరి ఆడకుండా చేసి చంపివేశాడు. ఘటనపై ఈనెల 16న వనపర్తి రూరల్ ఎస్సై అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. ఆ తర్వాత వైద్యులు ఇచ్చిన పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా వెంకటేష్‌పై హత్యానేరం కింద అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

ధరూరు, మార్చి 30 : పట్టపగలే తాళం వేసిన ఇంట్లో దొంగలు చొరబడి రూ.3.80లక్షల నగదు అపహరించిన సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లా ధరూరు మండలం దోర్నాల గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దోర్నాల గ్రామానికి చెందిన బలిజ రాజశేఖర్ ఇంట్లో రూ.3.80లక్షల నగదును ఉంచి తాళం వేసి కుటుంబ సభ్యులతో సహా బంధువుల పెళ్లికి వెళ్లాడు. ఉదయం 10.30 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేరని గ్రహించిన దొంగలు ఇంట్లో చొరబడి బీరువాలో ఉన్న నగదును అపహరించారు. అనంతరం ఇంటికి వచ్చిన రాజశేఖర్ బీరువాలో ఉన్న సామాన్లు చెల్లాచెదురుగా పడి ఉండటాన్ని గమనించి నగదు చూసుకోగా చోరీ అయిందని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం క్లూస్‌టీంలు బాధితుడి ఇంటి వెళ్లి పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

SHATTERING RECORDS అట్లుంటది మనతోని నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

ఏప్రిల్ 5న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఈశ్వర్ 70ఎంఎం ఎ/సి - అత్తాపూర్
సంగీత 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల
సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్ నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SBK FILMS - 9849761038/9652052424

విజయవంతమైన 4వ వారం



FAMILY ENTERTAINER నేడే చూడండి



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

SUPER HIT నేడే చూడండి



PVR గలేరియా - పంజాగుట్ట 10.35AM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30AM
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 12.40PM
INOX నెక్లెస్ సత్య - కావాడిగూడ 11.15AM
ఏషియన్ ఎంజిఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 10.30AM
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45AM

ONE MEDIA 7799090708

SUPER HIT నేడే చూడండి



నేడే చూడండి



సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.45,2.00,5.45,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మలయాళం వర్షన్

టీవీ, సోషల్ మీడియా చానళ్లలో తప్పుడు ప్రచారం

- 10 సంస్థలకు నోటీసులు పంపా: కేటీఆర్

హైదరాబాద్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): కొన్ని టీవీ చానళ్లతోపాటు, యూట్యూబ్, సోషల్ మీడియా సంస్థలకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ లీగల్ నోటీస్‌లు పంపించారు. ఇప్పటికే పలు చానళ్లకు లీగల్ నోటీస్‌లు పంపిన కేటీఆర్.. శనివారం మరో 10 సంస్థలకు లీగల్ నోటీస్‌లు పంపించారు. తనను, తన కుటుంబాన్ని బద్నాం చేయాలనే కుట్రలో భాగంగా అసత్య ప్రచారాలు, కట్టు కథలు అల్లుతున్నాయని, అందుకే ఆయా మీడియా సంస్థలకు నోటీసులు పంపినట్లు కేటీఆర్ వెల్లడించారు. మీడియా ముసుగులో అవన్నీ కుట్ర చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. అయితే ఇప్పటికే కొన్ని మీడియా సంస్థలు తప్పు తెలుసుకుని వీడియోలు తీసివేసినట్లు తనకు సమాచారం అందించాయన్నారు. వారంలోగా మిగతా చానళ్లు కూడా తీసివేయాలని, లేదంటే వాటిపై చట్టప్రకారం ముందుకెళ్తామని శనివారం కేటీఆర్ ఒక ప్రకటనలో తెలిపారు.

కేసీఆర్ అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి

- విదేశాలకు పారిపోకుండా పాస్‌పోర్టును సీజ్ చేయాలి
- హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌లో జేఏసీ ఫిర్యాదు

హుస్నాబాద్, మార్చి 30: బీఆర్‌ఎస్ పది సంవత్సరాల పాలనలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో నియోజకవర్గ జేఏసీ నాయకులు ఫిర్యాదు చేశారు. అవినీతికి పాల్పడిన కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, కవిత, సంతోష్‌రావు విదేశాలకు పారిపోకుండా వారి పాస్‌పోర్టులు సీజ్ చేయాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సచివాలయనిర్మాణం, వరంగల్ జైలు కూల్చివేత, గొర్ల పంపిణీ, దళిత బంధు, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు అనుమతులు, ధరణి పేరిట భూ కబ్జాలు తదితర అంశాలపై రూ.లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు.

ఏళ్లు గడిచినా గుర్తింపు లేదని..

- సీఎం నివాసం వద్ద కాంగ్రెస్ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

బంజారాహిల్స్, మార్చి 30, (ఆంధ్రజ్యోతి): పార్టీలో చేరి సంవత్సరాలు గడుస్తున్నా తనకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఓ కాంగ్రెస్ కార్యకర్త సీఎం నివాసం వద్ద ఆత్మహత్యాయత్నం చేశాడు. వరంగల్ జిల్లా భూపాలపల్లికి చెందిన కృష్ణ సాగర్ నగరంలోని రాజీవ్‌నగర్‌లో నివాసం ఉంటూ వ్యాపారం చేస్తున్నాడు. కాంగ్రెస్ కార్యకర్తగానూ వ్యవహరిస్తున్నాడు. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసం వద్దకు శనివారం కారులో వచ్చాడు. సీఎంను కలిసేందుకు ప్రయత్నించగా భద్రతా సిబ్బంది వారించారు. దీంతో కృష్ణ సాగర్ తనతో తెచ్చుకున్న డీజిల్ పోసుకొని నిప్పు అంటించుకుంటానంటూ బెదిరించాడు. అక్కడే ఉన్న పోలీసులు స్పందించి జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కృష్ణసాగర్ మాట్లాడుతూ తాను సీఎం రేవంత్‌తోపాటు టీడీపీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చినట్లు చెప్పాడు. పార్టీలో ఏళ్లుగా పనిచేస్తున్నా గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

జూన్ 1 నుంచి ఇంటర్ కాలేజీల ప్రారంభం

హైదరాబాద్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): వచ్చే విద్యాసంవత్సరానికి (2024-25) సంబంధించిన అకడెమిక్ క్యాలెండర్‌ను ఇంటర్ బోర్డు శనివారం ప్రకటించింది. దీనిప్రకారం జూన్ 1 నుంచి కొత్త విద్యాసంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయి. నవంబరు 18 నుంచి అర్ధ సంవత్సర పరీక్షలు, 2025 జనవరి 20 నుంచి ప్రీఫైనల్, ఫిబ్రవరి మొదటివారంలో ప్రాక్టికల్ పరీక్షలు, మార్చి మొదటివారంలో వార్షిక పరీక్షలు ఉంటాయని బోర్డు తెలిపింది.

పోలీస్ టు పొలిటికల్

(మొదటి పేజీ తరువాయి)



మలుపు తిరిగింది. "సాధారణంగా టాస్క్‌ఫోర్స్ బృందాలు, స్పెషల్ ఆపరేషన్ బృందాలు ఎన్నికల సమయంలో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ బూత్‌లపై దృష్టిపెడతాయి. స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ పేరుతో ఈ బృందాలు తమకు వచ్చిన సమాచారం మేరకు ఏ నియోజకవర్గంలోనైనా పర్యటిస్తాయి. అనుమానితులను సోదా చేస్తాయి. వీరి వాహనాలను ఇతర తనిఖీ బృందాలు అడ్డగించవు" అని ఓ విశ్రాంత పోలీసు అధికారి వివరించారు. దీన్నిబట్టి రాధాకిషన్‌రావు తమకు ఉన్న అధికారాలను, వెసులుబాట్లను దుర్వినియోగం చేసి, డబ్బు తరలించి ఉంటారని దర్యాప్తు అధికారులు అంచనాకు వచ్చారు. ఎవరి కోసం డబ్బు తరలించారు? ఎవరికి అందజేశారు? అనే ప్రశ్నలకు రాధాకిషన్‌రావు నోరు విప్పితే.. రాజకీయ నాయకుల పాత్ర బయటకు వస్తుందని తెలుస్తోంది. ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న రాధాకిషన్‌రావును కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకుని, విచారించేందుకు పంజాగుట్ట పోలీసులు సిద్ధమవుతున్నారు. ట్యాపింగ్‌తోపాటు.. నగదు తరలింపు వెనక ఉన్న రాజకీయ శక్తులెవరనేది రాధాకిషన్ విచారణలో తేలుతుందని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. రాధాకిషన్‌ను ఏయే అంశాలపై ప్రశ్నించాలి? అనే దానిపై ఉన్నతాధికారుల బృందం ఇప్పటికే ఓ ప్రశ్నావళిని సిద్ధం చేసినట్లు సమాచారం. "పోలీసు వాహనాల్లో డబ్బులు తరలించాలని ఆదేశించిన నాయకులెవరు? ఎన్నిసార్లు నగదును తరలించారు? ఎక్కడి నుంచి ఎక్కడికి చేరవేశారు? ఎవరికి అందజేశారు? ఆ నగదును ఎక్కడి నుంచి సర్దుబాటు చేశారు? ఈ కుట్రలో ఇంకా ఎవరెవరికి భాగస్వామ్యం ఉంది?" అనే ప్రశ్నలకు రాధాకిషన్ నుంచి సమాధానాలు రాబట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఈ ప్రశ్నలకు రాధాకిషన్‌రావు నోరు తెరిస్తే.. గత ప్రభుత్వ పెద్దలు, బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు అరెస్టయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు.. మనీలాండరింగ్ కోణం ఉండడంతో.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) కూడా రంగంలోకి దిగే సూచనలున్నాయి. కాగా, ఈ కేసులో మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుది తొలి అరెస్టు కాగా.. ఆయనను అదే రోజు సస్పెండ్ చేశారు. అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న కూడా 48 గంటలకు మించి జైలులో ఉన్న నేపథ్యంలో నిబంధనల ప్రకారం వారిని సస్పెండ్ అయినట్లే..! అయితే.. సోమవారం అధికారికంగా సస్పెన్షన్ ఉత్తర్వులు వెలువడతాయని డీజీపీ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

చంచల్‌గూడ జైలుపై నిరంతర నిఘా..!

ఫోన్ ట్యాపింగ్ సంచలన కేసు కావడంతో.. నిందితులు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న చంచల్‌గూడ జైలుపై ఉన్నతాధికారులు నిఘా పెంచారు. ప్రస్తుతం భుజంగరావు, తిరుపతన్న పోలీసు కస్టడీలో ఉండగా.. ప్రణీత్‌రావు, రాధాకిషన్‌రావు జైలులో ఉన్న విషయం తెలిసిందే..! దీంతో వారి బ్యారెక్‌లు, కదలికలు, ములాఖత్‌కు వస్తున్నవారిపై ఉన్నతాధికారులు నిఘా పెంచారు. ఎస్‌ఐబీ నుంచి డీఎస్పీ స్థాయి నేతృత్వంలోని ఓ బృందం ఈ నిఘాను పర్యవేక్షిస్తోంది.

అదుపులో ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు..?

ఈ కేసులో ఇప్పటి వరకు ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ(ఓఎస్డీ) రాధాకిషన్‌రావు, మాజీ అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు, ఐ న్యూస్ ఎండీ శ్రవణ్‌రావు నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే! వీరితోపాటు.. ఐదుగురు ఇన్‌స్పెక్టర్లు కూడా పాత్రధారులేనని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఈ ఐదుగురిలో ఇద్దరు ఇప్పటికే విచారణకు హాజరయ్యారు. తాజాగా.. మరో ముగ్గురు ఇన్‌స్పెక్టర్లను అదుపులోకి తీసుకుని, బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో విచారిస్తున్నట్లు తెలిసింది. వీరు గతంలో ఎస్‌ఐబీలో పనిచేశారా..? లేక టాస్క్‌ఫోర్స్‌లో రాధాకిషన్ టీమ్‌లో పనిచేశారా..? ఫోన్‌ట్యాపింగ్‌తో నేరుగా సంబంధం ఉందా? లేక రాధాకిషన్‌రావు ఆదేశాలతో వ్యాపారుల ప్రొఫైల్స్ తయారు చేసి, అక్రమ వసూళ్ల దందాకు పాల్పడ్డారా? అనే వివరాలు తెలియాల్సి ఉంది. మరోవైపు.. భుజంగరావు, తిరుపతన్న కింద పనిచేసిన సిబ్బందిపైనా అధికారులు ఆరా తీస్తున్నారు.

కేకేకు బీఆర్‌ఎస్ ఏం అన్యాయం చేసింది?

- ఆయనకు రెండుసార్లు రాజ్యసభ.. కూతురికి మేయర్ పదవి ఇచ్చాం
- కష్టకాలంలో పార్టీని వీడడం దురదృష్టకరం
- కాంగ్రెస్ పాలనలో అందరికీ అన్యాయం
- ఆరు నెలల్లో అధికారం బీఆర్‌ఎస్‌దే: హరీశ్



గజ్వేల్, మార్చి 30: "బీఆర్‌ఎస్ కేశవరావు(కేకే)కు రెండుసార్లు రాజ్యసభ ఎంపీగా అవకాశమిచ్చింది. ఆయన కూతురికి మేయర్ పదవి.. కొడుక్కి కార్పొరేషన్ చైర్మన్ పదవులు కూడా ఇచ్చింది. పార్టీలో పెద్ద మనిషిగా కేకేకు కేసీఆర్ ఎప్పుడూ గౌరవం ఇచ్చే వారు. కేసీఆర్ ఆయనకు ఏం అన్యాయం చేశారు? కష్టకాలంలో పార్టీని వదిలిపోవడం దురదృష్టకరం" అని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలోని ఓ గెస్ట్‌హౌజ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. పార్టీ కష్టకాలంలో ఉండగా విడిచి పెట్టి వెళ్లిన వాళ్లను తర్వాత కాళ్లు మొక్కినా తీసుకోబోమని చెప్పారు. తమకు నష్టం చేసిన వారిని విడిచి పెట్టేది లేదని, లెక్కలు రాస్తున్నామని, తర్వాత వడ్డీతో సహా తీర్చుకుంటామన్నారు. రాష్ట్రంలో వంద రోజుల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆగమయ్యారని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నీటి బుడగలు అని, ఉద్దెర పథకాలు మొదలు పెట్టారని ఎద్దేవా చేశారు. మళ్లా బోర్లు వేసే కాలం వచ్చిందని, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని, ఆరు నెలలు ఓపిక పడితే భవిష్యత్తు బీఆర్‌ఎస్‌దేనని, మళ్లీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. గజ్వేల్ అభివృద్ధిని ఓర్వలేని బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌కు ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. గజ్వేల్ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేసిన రఘునందన్ గురుంచి గ్రామాల్లో చర్చ పెట్టాలని హరీశ్‌రావు సూచించారు.

అందరికీ పనులు చేశా

తాను మంత్రిగా ఉన్నప్పుడు అందరికీ అన్ని పనులు చేశానని, సమయాభావం వల్ల కడుపు నిండా మాట్లాడలేకపోయానని, ఇక నుంచి నా ప్రాణం అడ్డం పెట్టి అయినా కార్యకర్తల వెంట ఉంటానని హరీశ్‌రావు అన్నారు. ఏప్రిల్ 2న పూర్తిస్థాయిలో కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడుకుందామని చెప్పారు.

కామారెడ్డి మునిసిపాలిటీలో నెగ్గిన అవిశ్వాసం

- చైర్‌పర్సన్ పదవిని కోల్పోయిన జాహ్నవి
- వనపర్తిలో హైడ్రామా.. బీఆర్‌ఎస్‌కు 8 మంది రాజీనామా

కామారెడ్డి/మహబూబ్‌నగర్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కామారెడ్డి మునిసిపల్ కౌన్సిల్ పీఠాన్ని బీఆర్‌ఎస్ కోల్పోయింది. మునిసిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవిపై కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి 10 మంది బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు కూడా మద్దతు తెలిపారు. దీంతో బీఆర్‌ఎస్ పార్టీ.. కామారెడ్డి మున్సిపాలిటీని కోల్పోవాల్సి వచ్చింది. కామారెడ్డి మునిసిపల్ చైర్‌పర్సన్‌పై ఈనెల 11 న కాంగ్రెస్ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. దీంతో అధికారులు శనివారం బలపరీక్ష సమావేశం నిర్వహించారు. కామారెడ్డి మున్సిపల్ కౌన్సిల్‌లో మొత్తం 49 మంది సభ్యులు ఉండగా.. అవిశ్వాసం నెగ్గడానికి 34 మంది సభ్యుల అవసరం ఉంది. అయితే, శనివారం జరిగిన బలపరీక్షకు కాంగ్రెస్ పార్టీకి చెందిన 27 మంది కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్‌కు చెందిన 10 మంది కౌన్సిలర్లు హాజరై అవిశ్వాసానికి మద్దతు తెలిపారు. దీంతో కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం నెగ్గిందని అధికారులు ప్రకటించారు. కాగా, కాంగ్రెస్ కౌన్సిలర్లు తనపై అవిశ్వాస తీర్మానం చెల్లుబాటు కాదని పేర్కొంటూ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఈనెల 12న తీర్పు వెలువడే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు వనపర్తి మునిసిపాలిటీలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డికి షాక్ తగిలింది. కౌన్సిలర్లు ఎవరూ పార్టీని వీడొద్దన్న ఉద్దేశంతో చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్‌తో ఆయన రాజీనామా చేయించిన విషయం తెలిసిందే. అయితే, శనివారం 8 మంది కౌన్సిలర్లు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి, కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. గత మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ఐదుగురు సభ్యులు గెలువగా, ఆ తర్వాత బీజేపీ నుంచి ఇద్దరు, బీఆర్‌ఎస్ నుంచి ఇద్దరు ఆ పార్టీలో చేరారు. టీడీపీకి ఒక కౌన్సిలర్ ఉండగా ఆమె కూడా కాంగ్రెస్‌కే మద్దతు తెలుపుతున్నారు. తాజాగా 8 మంది కౌన్సిలర్ల రాజీనామాతో కాంగ్రెస్ బలం 18కి చేరనుంది. దీంతో మొత్తం 33మంది కౌన్సిలర్లున్న వనపర్తి మునిసిపల్ పీఠాన్ని కాంగ్రెస్ చేజిక్కించుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

విజయవంతమైన 3వ వారం
వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15
లక్ష్మీకళ - మూసాపేట్ 6.15pm
శ్రీకృష్ణ 70ఎంఎం - కాటెదాన్ 6.00pm
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.20pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.40pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 7.45pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.55pm
PVR సిటీసెంటర్ - మూసారాంబాగ్ 7.55pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.40pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.45pm
ఐ.పి.సినిమాస్ - చందానగర్ 7.35pm
BHUVANESHWARI PICTURES

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
తార్నాక 70 - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 2.30,9.30
శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - కాటెదాన్ 2.15pm
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,9.30
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.00,5.30,8.20,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.15,1.25,7.50,11.00
మయూరి మూవీమ్యాక్స్ - మౌలాలి 11.00,1.30,7.30,10.30

ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

- దేశంలో 23 లక్షల మంది ఎయిడ్స్‌వ్యాధిగ్రస్తులు
- రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మాజీ డిప్యూటీ డైరెక్టర్ నరసింహస్వామి

మిడ్జిల్ (మహబూబ్‌నగర్), మార్చి 30 : దేశంలోని ఇప్పటివరకు ఇరవైమూడు లక్షల మంది ఎయిడ్స్ సోకిన వారున్నారని, ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మాజీ డిప్యూటీ డైరెక్టర్ నరసింహస్వామి అన్నారు. శనివారం జడ్చర్ల పట్టణంలోని డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, పాలమూరు విశ్వవిద్యాలయం సామాజిక సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన సదస్సును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పియాచిన్నమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. హెచ్‌ఐవి బారిన పడిన వారందరు ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులు కారని, హెచ్‌ఐవీ వల్ల అనేక వ్యాధులు వస్తాయన్నారు. వ్యాధిని గుర్తించినపుడే ఎయిడ్స్ అనాలన్నారు. హెచ్‌ఐవీ మనిషిలోని తెల్లరక్త కణాల్లోని సిడి4 అనే కణాలపై దాడిచేసి వ్యాధిని కలుగజేస్తాయన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నెలకు 100 కేసులపైగా నమోదవుతున్నాయని, అందులో 50 శాతం యువతనే ఉన్నారని వివరించారు. పుట్టుకతో హెచ్‌ఐవి సోకిన భవాని తన జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లను వివరించి కంటతడి పెట్టారు. దీంతో పాటు పలు విషయాలను వివరించారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సమన్వయకర్త శ్రీశైలం, జిల్లా బాలల హక్కుల సమన్వయకర్త బాలచందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సదాశివయ్య, సుభాషిణి, డాక్టర్ రమాదేవి, డాక్టర్ నందకిషోర్, అధ్యాపకులు భార్గవిలత, అనిత, జగన్, బాలరాజు, విఠల్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఉన్నారు.



ఎయిడ్స్ అవగాహన సదస్సులో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అధికారులు

దేశంలో నిరుద్యోగ సమస్య

- దీనిపై చర్చకు రావాలని డీకే అరుణకు సవాల్
- నిరుద్యోగ యువత మోదీకి ఎందుకు ఓటెయ్యాలి?
- టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి

మహబూబ్‌నగర్, మార్చి 30 : భారతదేశంలో గతంలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగిత శాతం పెరిగిందని ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్(ఐఎల్‌ఓ), ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ తమ నివేదికలో తెలిపిందని టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సంస్థలు ప్రతీ సంవత్సరం నవంబర్‌లో సర్వేలు చేసి మార్చిలో నివేదికలు ఇస్తాయని, దీనిప్రకారం గ్రామాల్లో 83 శాతం, అర్బన్‌లో 15 శాతం నిరుద్యోగులుగా మిగిలారని రిపోర్ట్ ఇచ్చిందన్నారు. 1972లో ఉన్న నిరుద్యోగిత తీవ్రత మళ్లీ ఇప్పుడు ఏర్పడిందని విచారం వెలిబుచ్చారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు నరేంద్రమోదీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చారని, ఆ తరువాత మాటమార్చి ఏటా కోటి ఉద్యోగాలని చెప్పారని ఆ లెక్కన చూసుకున్నా పదేళ్లలో పదికోట్ల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉందన్నారు. మరి నిరుద్యోగులకు ఉద్యోగాలిస్తే నిరుద్యోగిత శాతం ఎందుకు ఇంతలా పెరిగిందని ప్రశ్నించారు. పాలమూరు బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న డీకే అరుణ తనను చూసి కాదు, మోదీ పాలన చూసి ఓటేయాలని అడుగుతున్నారని అన్నారు. మరి మోదీ పాలనలో ఇంత దారుణంగా నిరుద్యోగ సమస్య ఉందని సంస్థల సర్వేలు చెబుతున్నాయని, దీనిపై చర్చకు వస్తారా అని డీకే అరుణకు సవాల్ చేశారు. నిరుద్యోగిత మీద 2014, 19 మీ మేనిఫెస్టోలు తీసుకువస్తే గడియారం చౌరస్తాలో లేదంటే మరోచోటకు చర్చకు రావాలన్నారు. బీఎస్‌ఎన్‌ఎల్‌ను కాంగ్రెస్ నిలబెడితే మోదీ అధికారంలోకి వచ్చాక ఆ సంస్థను తుడిచేయడం వల్ల తెలంగాణలోనే 60 వేల మంది రోడ్డున పడ్డారని విమర్శించారు. ఎల్‌ఐసీని ప్రైవేటీకరణ ఆలోచన, డిఫెన్స్, ఏరో స్పేస్‌లను ప్రైవేట్‌కు టెండర్లు ఇచింది మోదీ కాదా అని ప్రశ్నించారు. కరోనాకు వాక్సిన్ మోదీనే కనిపెట్టినట్లు బీజేపీ గొప్పలు చెబుతోందని, కోవిడ్ సమయంలో ఎన్నో సంస్థలు, పరిశ్రమలు మూతపడటం వల్ల కోట్ల మంది రోడ్డున పడ్డారని, అలాంటి పరిశ్రమలకు సబ్సిడీ, ప్రోత్సాహం, లేదంటే స్వల్ప వడ్డీకి రుణాలిచ్చి ఆ పరిశ్రమలను తెరిపించి ఉంటే అందులో ఉద్యోగాలు కోల్పోయిన 13 కోట్ల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేవన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హర్షవర్ధన్‌రెడ్డి

చెక్‌పోస్ట్ తనిఖీల్లో నగదు పట్టివేత

ఉండవల్లి, మార్చి 30 : ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన పుల్లూరు చెక్‌పోస్ట్ దగ్గర వాహన తనిఖీలు కొనసాగుతున్నాయి. శనివారం ఎస్ఐ శ్రీనివాసులు నాయక్ ఆధ్వర్యంలో సిబ్బంది చేపట్టిన తనిఖీల్లో రూ. 1,85,000 నగదు పట్టుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం బేరపల్లి గ్రామానికి చెందిన కోడ రామచంద్రా అనే వ్యక్తి కర్నూలు నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కిరాయి కారులో అందరితో పాటు ప్రయాణిస్తున్నాడు. శనివారం ఉదయం పుల్లూరు టోల్‌ప్లాజా దగ్గర వాహన తనిఖీలు చేస్తుండగా అతడి వద్ద రూ 1,85,000 గుర్తించారు. రామచంద్రా అనే వ్యక్తి తన పొలానికి సంబంధించిన కౌలు డబ్బులు అని చెప్పిన దానికి తగిన ఆధారాలు లేకపోవడంతో జిల్లా గ్రీవెన్స్ సెల్‌కు అప్పజెప్పినట్లు తెలిపారు. రామచంద్రా మహబూబ్‌నగర్‌లోని ఎక్సైజ్ శాఖలో పని చేస్తున్నట్లు తెలిసింది.

99వేల రూపాయల సీజ్

అమరచింత : వనపర్తి జిల్లా అమరచింత మండలం నాగల్‌కడుమూర్ చెక్‌పోస్టు వద్ద శనివారం రూ.99వేల నగదును పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. నర్వ నుంచి అమరచింత వైపు వాహనంలో వెళ్తున్న బాలరాజు అనే వ్యక్తిని తనిఖీ చేయగా రూ.99 వేలు లభ్యమయ్యాయి. నగదుకు సంబంధించి ఆధారాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నామన్నారు.



వనపర్తి జిల్లా నాగల్‌కడుమూర్ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేస్తున్న పోలీసులు

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

మదనాపురం, మార్చి 30 : రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన వనపర్తి జిల్లా మదనాపురం మండలంలో చోటు చేసుకుంది. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అజ్జకొల్లు గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తిని రైలు ఢీకొనగా పక్కనే ఉన్న పొలాల్లో పడి అతను చనిపోయాడు. ఈ సంఘటన జరిగి రెండు రోజులు కావస్తుందని, ఇతనికి సుమారు 75 సంవత్సరాల వయస్సు ఉంటుందని తెలిపారు. మృతుడు తెలుపురంగు షర్ట్, తెలుపు పంచె ధరించి ఉన్నాడని, ఆచూకీ తెలిపిన వారు రైల్వే అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.

యువకుడి ఆత్మహత్య

ఉండవల్లి, మార్చి 30 : గుర్తు తెలియని రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన గద్వాల జిల్లా ఉండవల్లి శివారులోని ఆర్‌యూబీ బ్రిడ్జి సమీపంలో శనివారం చోటు చేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కంచుపాడు గ్రామానికి చెందిన గోపాల్ కుమారుడు నరేంద్ర (18) కర్నూలు పట్టణంలోని సంతోష్‌నగర్‌లో బైక్ మెకానిక్‌గా పని చేసేవాడు. శనివారం మధ్యాహ్నం కర్నూలు నుంచి ఊరికి వెళ్లివస్తానని చెప్పి బైక్‌పై వచ్చి మండల శివారులో ఆర్‌యూబీ సమీపంలోని రైల్వేట్రాక్ దగ్గరకు వచ్చి తన మిత్రుడు సాయికుమార్‌కు ఫోన్ చేసి తాను రైలు కిందపడి చనిపోతున్నానని నా శవాన్ని వచ్చి తీసుకెళ్లు అని ఫోన్‌లో చెప్పాడు. సాయికుమార్ వెంటనే మృతుడి అన్న కృష్ణమూర్తికి సమాచారం అందించాడు. వెంటనే కుటుంబ సభ్యులు రైల్వే ట్రాక్‌పై వెతకగా మృతదేహం లభ్యమైంది. సంఘటనా స్థలానికి రైల్వే పోలీసులు చేరుకుని మృతదేహాన్ని గద్వాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుని ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని రైల్వే హెచ్‌సీ తెలిపారు.

బాలిక అదృశ్యం

అమరచింత, మార్చి 30 : వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక అదృశ్యమైంది. ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 28వ తేదీన ఇంట్లో నుంచి ఎప్పటిలా బయటికి వెళ్లిపోయిన బాలిక ఎంతసేపటికీ ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు ఆమె ఆచూకీ కోసం వెతికారు. జాడ కానరాకపోవడంతో శనివారం బాలిక తల్లి కథలమ్మ అమరచింత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆన్‌లైన్‌లో ప్రభుత్వ ఉద్యోగికి టోకరా

ఉండవల్లి, మార్చి 30 : సైబర్ కేటుగాళ్ల మోసానికి ప్రభుత్వ ఉద్యోగి తన ఖాతానుండి రూ. 83,286 లు పోగొట్టుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉండవల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న రమాదేవి అనే ఉపాధ్యాయురాలు గత సంవత్సరం నవంబరులో ఆన్‌లైన్ యాప్ అమేజాన్‌లో చేతి వాచ్ కొనుగోలు చేసింది. వాచ్ నచ్చలేదని రిటర్న్ చేయడానికి యాప్‌లో సర్చ్ చేసి మెస్సేజ్ చేసింది. అవతల నుంచి గుర్తు తెలియని వక్తి ఫోన్ చేసి రిటర్న్ చేసేముందు మీకు ఓటీపీ వస్తుందని, ఓటీపీ నంబరు చెప్పమన్నాడు. వెంటనే ఓటీపీ నంబరు చెప్పింది, నంబరు చెప్పిన పది నిమిషాల తర్వాత సెల్‌కు మెస్సేజ్ తన ఖాతా నుంచి రూ.83,286 లు డ్రా అయినట్లు వచ్చింది. ఆన్‌లైన్ మోసానికి గురైనట్లు గుర్తించింది. మోసపోయిన విషయాన్ని దాచిపెట్టి ఎట్టకేలకు మూడు నెలల తర్వాత పోలీసులను ఆశ్రయించి తనకు జరిగిన మోసాన్ని ఫిర్యాదు చేసిందని హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

గుర్తు తెలియని శవం లభ్యం

- ఆత్మహత్యా, హత్యా.. అనే అనుమానాలు

గద్వాల క్రైం, మార్చి 30 : గద్వాల పట్టణంలోని లింగంబావిలో శనివారం గుర్తుతెలియని పురుషుడి(40) లభ్యం అయినట్లు పట్టణ రెండవ ఎస్ఐ రాము తెలిపారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గద్వాల మునిసిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న లింగంబావిలో ఓ గుర్తు తెలియని శవం ఉన్నట్లు సమాచారం రావడంతో వెళ్లి బయటకు తీయించారు. మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, ఆ చూకీ తెలియరాలేదని, బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు చేస్తే పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అప్పగిస్తామన్నారు. అయితే మృతుడు ఒంటిపై బట్టలు ఉండటంతో బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నాడా లేక ఎవరైనా హత్యచేసి వేసారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



లింగమ్మబావిలో పడి మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మిడ్జిల్ (మహబూబ్‌నగర్), మార్చి 30 : జడ్చర్ల మండలంలోని గంగాపూర్, అల్వాన్‌పల్లి గ్రామాల మధ్యన శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన మహేష్ (26) శుక్రవారం రాత్రి తన సొంత గ్రామమైన అయ్యవారిపల్లి నుంచి జడ్చర్ల వైపు ద్విచక్రవాహనంపై వెళుతుండగా గంగాపూర్, అల్వాన్‌పల్లి గ్రామాల మధ్యన గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అటు నుంచి వెళ్లేవారు గమనించి గాయపడిన మహేష్‌ను 108 అంబులెన్స్‌లో జడ్చర్ల ఆస్పత్రికి తరలించగా, అక్కడ పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మహేష్ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలున్నారని తెలిపారు.



మహేష్ (ఫైల్)

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో

ఎన్నికల నియమావళి పాటించాలి

» కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, మార్చి 30 : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేయాలని, రాజకీయ సంబంధిత ఫ్లెక్సీలు, ఫొటోలు కనిపించకూడదని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్లో పౌర సర ఫరాల శాఖ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలకు, వ్యవసాయ శాఖ అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని వారి సొంత ఊర్లోనే కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడమే వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ముఖ్య ఉద్దేశమన్నారు. రబీ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం వస్తుందని అంచనా వేసినట్లు తెలిపారు. అందుకు తగ్గట్టుగా 244 కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ధాన్యం అమ్ముకోవడంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలతో సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్‌రెడ్డి, మార్కెటింగ్ అధికారి స్వరణ్‌సింగ్, సివిల్ సప్లయ్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు, ఐకేసీ, పీఏసీఎస్, మెప్మా సభ్యులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు. అంతకుముందు కలెక్టర్ ఎన్ఐసీ మీటింగ్ హాల్లో ఎన్నికల మాస్టర్ ట్రైనర్లతో సమావేశమయ్యారు. మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా చదివి, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఆయా అంశాలపై పకడ్బందీగా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఎన్నికల మార్గదర్శకాలను సిబ్బందికి శిక్షణలో సవివరంగా తెలియజేయాలన్నారు. శిక్షణ తరగతుల్లో సిబ్బందికి వచ్చే అనుమానాలను సైతం మాస్టర్ ట్రైనర్లు నివృత్తి చేయాలని సూచించారు.

ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

» అదనపు కలెక్టర్ నగేష్

వనపర్తి రూరల్, మార్చి 30 : ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించిందని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శనివారం వనపర్తి జి ల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా యువతులకు స్వీప్ యాక్టివిటీస్‌పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ హాజరై మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి తెలుసుకుని సరైన నాయకున్ని ఎంచుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్న విషయాన్ని అందరికీ తెలియజేయాలని అన్నారు. విద్యావంతులు ఇంకా ఎవరైనా ఓటు నమోదు చేసుకోకపోతే బీఎల్‌వోల ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. దాంతో పాటు, ఎవరైనా ఓటేయమని ప్రలోభాలకు గురి చేస్తే సి విజిల్, టోల్‌ఫ్రీ నంబర్ 1950 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. నవ సమాజ నిర్మాణం ఏర్పడాలంటే మే 13వ తేదీన ఓటు ప్రక్రియలో భాగస్వాములు కావాలని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్‌రెడ్డి, డీసీపీవో ఎం.రాంబాబు, డీహెచ్‌డబ్ల్యూ కోఆర్డినేటర్ భాస్కర్, ప్రిన్సిపాల్ అరుణ, విద్యార్థులు, సాంస్కృతిక కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తేనే లే అవుట్‌లకు ఆమోదం

» అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, మార్చి 30 : నిబంధనలు పాటిస్తేనే లే అవుట్‌లు ఆమోదం పొందుతాయని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి లేఅవుట్ కమిటీ సమావేశం జరిగింది. టీఎస్‌బీ పాస్ ద్వారా మొత్తం ఆరు దరఖాస్తులు రాగా వాటిని కమిటీ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనలకు లోబడి ఉన్న లేఅవుట్లను ఆమోదించి, నిబంధనల అనుసారం లేని వాటిని కమిటీ ద్వారా అభ్యంతరాలు వ్యక్తం చేస్తు తిరిగి పంపించారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, విద్యుత్, రెవెన్యూ అధికారులతో కూడిన కమిటీలో నిబంధనల ప్రకారం ఎలాంటి సౌకర్యాలు లేఅవుట్లో ఉన్నాయో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం అంతర రోడ్లు, గ్రీనరీ, మొక్కలు, ఎవెన్యూ ప్లాంటేషన్, ఓవర్‌హెడ్ ట్యాంకులు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, డ్రైన్, సెప్టిక్ ట్యాంక్, మాస్టర్ ప్లాన్, అప్రోచ్ రోడ్డు తదితర మొత్తం 18 రకాల సౌకర్యాలు ఉంటేనే లేఅవుట్లకు ఆమోదం లభిస్తుందని అన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ మల్లయ్య రోడ్లు భవనాలు శాఖ ఈఈ దేశ్యానాయక్, ఇరిగేషన్ శాఖ నుంచి మధుసూదన్, విద్యుత్ శాఖ నుంచి వేణు, టౌన్ ప్లానింగ్ అధికారి వరప్రసాద్, కొత్తకోట తహసీల్దార్ బాల్‌రెడ్డి తదితరులున్నారు.

తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి

గ్రామాల్లో, మునిసిపాలిటీల్లో తాగునీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ హాల్ నుంచి మండల అభివృద్ధి అధికారులు, మిషన్ భగీరథ ఏఈలు, పంచాయతీ సెక్రటరీలతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో, మునిసిపాలిటీల్లో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చేతి పంపులు మరమ్మతులు చేయించాలని, బోర్లు, పంపుసెట్లు ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించాలని సూచించారు. మిషన్ భగీరథ నీరు వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ మేఘారెడ్డి, జడ్పీ అడిషనల్ సీఈవో రామమహేశ్వర్‌రావు, అడిషనల్ డీఆర్‌డీవో నాగేంద్రం, డీఎల్‌పీవో రఘునాథ్‌రెడ్డి, వెబెక్స్ ద్వారా ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.

బాలసదన్‌ను సందర్శించిన న్యాయమూర్తి



బాలసదన్‌ను సందర్శించిన న్యాయమూర్తి

వనపర్తి క్రైమ్, మార్చి 30 : జిల్లా కేంద్రంలోని బాల సదన్‌ను ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ రజని సందర్శించారు. బాలసదన్‌లోని పిల్లలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు ఆమె పలు సూచనలు చేశారు. ఆమె వెంట బాలసదన్ సిబ్బంది ఉన్నారు.

గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

పాన్‌గల్, మార్చి 30 : గ్రామాల్లో ప్రజలకు వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలందించాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆయన ఆరా తీశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఆ తర్వాత మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ, క్షయ వ్యాధి నిర్మూలన, కుష్టు వ్యాధి నిర్ధారణ కార్యక్రమం రిపోర్టు, అసంక్రమిక వ్యాధులు, వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. వ్యాధి నిరోధక టీకాల గురించి సమీక్షించారు. ప్రతీరోజు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలని సూచించారు. సమావేశంలో సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతీ పోలింగ్ బూత్‌లో 370 ఓట్లు సాధించాలి

» బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ

వనపర్తి రూరల్, మార్చి 30 : ప్రతీ పోలింగ్ బూత్‌లో 370 ఓట్లు సాధించేలా కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ అన్నారు. శనివారం వనపర్తి బీజేపీ జిల్లా కార్యాలయంలో చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త రాబోవు 43 రోజులు నేనే పార్లమెంట్ అభ్యర్థిని అనే లక్ష్యంతో పనిచేసి జాతీయ పార్టీ నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రతీ పోలింగ్ బూత్‌లో 370 ఓట్లు సాధించేలా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని అన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు కుమారస్వామి బాశెట్టి శ్రీను, పెద్దిరాజు, శ్రీనివాస్‌గౌడ్, కదిరే మధు, బొడ్డుపల్లి వెంకటేష్, రవినాయక్, అరవింద్, మాజీ మండల అధ్యక్షుడు ఎద్దుల దేవేందర్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వాకిటి సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు, వెంకటేష్‌నాయుడు, రాము, జైపాల్‌రెడ్డి, నవీన్‌సాగర్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు డ్యూటీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి

» అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్

వనపర్తి క్రైమ్, మార్చి 30 : కోర్టు డ్యూటీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో వర్టికల్ ట్రైనింగ్‌లో భాగంగా కోర్టు కానిస్టేబుల్, వర్టికల్ సిబ్బంది, కోర్టు లైజనింగ్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు, కోర్టు డ్యూటీ అధికారులు సమన్వయంతో పనిచేసి నేరస్తులకు తప్పక శిక్ష పడేలా చూడాలని అన్నారు. నేరస్తులకు శిక్ష ఖరారు శాతం పెరగాలని సూచించారు. కోర్టు వారెంట్లు, సమన్స్, ఎంసీలు, వర్టికల్ గురించి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కోర్టు కానిస్టేబుల్ అధికారులు తమ విధిలో భాగంగా ఎప్పటికప్పుడు ఎన్‌బీడబ్ల్యూలు క్రమం తప్పకుండా అమలు చేస్తు నేరస్తులకు శిక్ష పడేలా చేయాలని సూచించారు. ఇటీవల నేరస్తులకు కోర్టుల్లో శిక్షల ఖరారు శాతం పెరిగిందని, ఇందుకు కృషి చేసిన పీపీలు, ఏపీపీలను అడిషనల్ ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నిందితులపై స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైనప్పటి నుంచి కేసు పూర్తయ్యే వరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన ఆధారాలు, సాక్ష్యాలు సేకరించి సాక్షుల వాంగ్మూలాలు కోర్టుకు సమర్పించడంలో కోర్టు కానిస్టేబుల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వర్టికల్స్ ఇంచార్జీ డీఎస్పీ కృష్ణకిశోర్, వనపర్తి టౌన్ ఎస్సై జయన్న, మదనాపురం ఎస్సై కోర్టు మానిటరింగ్ ఏఎస్సై భాషా, లైజనింగ్ అధికారులు, కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

సామాజిక ఉద్యమాలకు రాములు మృతి తీరని లోటు

» టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య

వనపర్తి రూరల్, మార్చి 30 : యూటీఎఫ్ నాయకుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు రాములు మృతి ఉపాధ్యాయ ఉద్యమంతో పాటు, సామాజిక ఉద్యమాలకు తీరని లోటు అని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.జంగయ్య అన్నారు. శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన రాములు మృతదేహానికి శనివారం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవిప్రసాద్‌గౌడ్, కృష్ణయ్య, నాగేంద్రం తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను వారు పరామర్శించి, రాములు సేవలను కొనియాడారు. సంఘం జిల్లా కార్యదర్శులు వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్, తిమ్మప్ప, లక్ష్మణ్‌గౌడ్, హనుమంత్, రామన్‌గౌడ్, నరేందర్, అరుణ, శ్రీనివాసులు, మురళి, భగవంతు, బక్కన్న, డీటీఎఫ్ నాయకులు ఏసోఫ్, శ్రీనివాసులు, స్వామి, ప్రముఖ కవి జనజ్వాల, ఎంఈవోలు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణ్‌నాయక్ నివాళులర్పించారు.

ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఆర్థిక పురోగమనం

» బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్



వాకర్స్‌తో మాట్లాడుతున్న భరత్ ప్రసాద్

వనపర్తి అర్బన్, మార్చి 30 : ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కూడా ఆర్థిక పురోగమన దిశలో దూసుకుపోతోందని బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల, బాలుర ఉన్నత పాఠశాల, ఏకో పార్కు మైదానంలో మార్నింగ్ వాకర్స్‌తో కలిసి ఆయన ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా భరత్ ప్రసాద్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ వేగంగా అభివృద్ధి చెందాలంటే మూడవసారి ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ గెలవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఐదవ స్థానంలో ఉన్న భారత్ మూడవ స్థానానికి చేర్చడమే గ్యారెంటీగా పెట్టుకున్న నరేంద్రమోదీకి మద్దతుగా నిలబడాలని ఆర్థిక వ్యవస్థ పురోగమన దిశలో ఉండి పరిశ్రమల ఏర్పాటుతో 140 కోట్ల జనాభాలో అత్యధిక శాతం ఉన్న యువత ఉపాధి అవకాశాలతో అగ్ర రాజ్యాలతో పోటీ పడడం ఖాయమని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ హయాంలో తెలంగాణ రాష్ట్రంలోనే సూర్యాపేట తరువాత ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే అత్యధిక కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని, ఆసియాలోని ఒక మోడల్ ఐకాన్ బ్రిడ్జి సోమశిల దగ్గర నిర్మించబోతున్నారని పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు మెంటపల్లి పురుషోత్తంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్‌గౌడ్, నాయకుడు సీతారాములు, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కదిరె మధు, పట్టణ ప్రధాన కార్యదర్శి సుగూరు రాము, జిల్లా ఉపాధ్యక్షుడు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

» ఎంపీడీవో కార్యాలయం ముందు పంచాయతీ కార్మికుల ధర్నా



అమరచింతలో ధర్నా అనంతరం ఎంపీడీవో కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, కార్మికులు

అమరచింత, మార్చి 30 : గ్రామ పంచాయతీ వర్కర్స్‌కు సంబంధించిన పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలని అమరచింత ఎంపీడీవో కార్యాలయం ముందు శనివారం తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ర్యాలీగా వచ్చిన కార్మికులు కార్యాలయం ముందు బైఠాయించారు. అనంతరం వారు మాట్లాడి, జూనియర్ అసిస్టెంట్ రామాంజనేయులుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి సి.రాజు, తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు మాల కురుమన్న, ప్రధాన కార్యదర్శి మల్లేష్, కథలన్న, కురుమన్న, నరసింహ, మొగిలి శ్రీను, నాగన్న, అంజి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, తదితరులున్నారు.

● ఆత్మకూరు : పంచాయతీ కార్మికులకు ప్రతీనెల ఐదో తేదీనే వేతనాలు ఇవ్వాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఎంపీడీవో సుజాతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ప్రసాద్ మాట్లాడారు. కనీస వేతనంతో కార్మికులు ప్రతీనెల తమ కుటుంబాలను గడపలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వాపోయారు.

ప్రసాద్‌కు ప్రభుత్వమే వైద్యం అందించాలి

పాన్‌గల్ : రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో వేతనాలు ఇవ్వకపోవడంతో పాటు అధికారుల వేధింపులతో ఆత్మహత్యాయత్నం చేసిన ఖమ్మం జిల్లా మండల అంజనాపురం గ్రామ పంచా యతీ గుమస్తా భూక్యప్రసాద్‌కు ప్రభుత్వమే మెరుగైన వైద్యం అందించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము శని వా రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలం గాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పాన్‌గల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల ముందు కార్మికులు నిరసన తెలిపారు. పాన్‌గల్ మండల అధ్యక్షుడు సుగ్రీవుడు మాట్లాడుతూ అధికారుల వేధింపులతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ప్రసాద్‌కు మెరుగైన వైద్యం అందించి, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు సురేష్, తిరుపతయ్య, చంద్రశేఖర్, బాలస్వామి, హరిజనయ్య, ఎల్లమ్మ, భాగ్యమ్మ, కృష్ణమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

పుస్తకాలు లక్ష్య సాధనకు ఆయుధాలు

» సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్



ఉప్పరిపల్లి పాఠశాల ఉపాధ్యాయులను సన్మానిస్తున్న శంకర్‌గౌడ్

ఖిల్లాఘణపురం, మార్చి 30 : పుస్తకాలు విద్యార్థుల లక్ష్య సాధనకు ఆయుధాలుగా మారుతాయని సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. మండలంలోని ఉప్పరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా విజ్ఞాన బండాగారాలైన గ్రంథాలయ పుస్తకాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు ఇష్టపడి చదివి అక్షర పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలు ఎంత పురోగమించినా పుస్తక పఠనం అత్యంత శక్తివంతమైన జ్ఞాన సముపార్జనకు నిదర్శనం అని తెలిపారు. ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులకు పాఠ్యాంశాలే కాకుండా సమకాలిక, సామాజిక, శాస్త్రీయ చరిత్రకు సంబంధించిన పుస్తకాలను చదివించడం ద్వారా వయసు పెరిగే కొద్ది పరిజ్ఞానం పెంపొందుతుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను స్మార్ట్‌ఫోన్ల కంటే పుస్తక పఠనానికి ప్రాధాన్యత ఇచ్చేలా చొరవ చూపాలన్నారు. ఖిల్లాఘణపురం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గణిత ప్రదర్శనశాలను ఏర్పాటు చేయడంతో పాటు ముగ్గురు నిరుపేద విద్యార్థులను దత్తత తీసుకుని చదివిస్తున్న గణిత ఉపాధ్యాయురాలు శోభారాణిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఐక్యమత్యంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, ఉపాధ్యాయులు స్రవంతి, శ్రీలత, మంగమ్మ, అఖిల్‌లను శాలువా, పుస్తకాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు శంకర్‌గౌడ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో సాహితీ కళావేదిక జిల్లా సమన్వయకర్త బైరోజు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికి ఎల్లారెడ్డి



కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులతో మల్లురవి

పెబ్బేరు, మార్చి 30 : మునిసిపల్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పి.ఎల్లారెడ్డి, ఆయన కుమారుడు సునీల్‌రెడ్డితో కలిసి సొంత గూటికి చేరుకున్నారు. కొంతకాలంగా ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మళ్లీ పార్టీలో పనిచేయడానికి ముందుకు వచ్చారు. నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి సమక్షంలో శనివారం వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్, గంధం రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్‌సాగర్, మాజీ సర్పంచు సురేందర్‌గౌడ్, కౌన్సిలర్ అశ్విని సత్యనారాయణ, షకీల్, బీరం రాజశేఖర్‌రెడ్డి, దాబా సత్యనారాయణరెడ్డి, రాములు, మాలపల్లి రంగన్న, చంటి తదితరులున్నారు.

శునకం ఆరాటం



రోడ్డుపైకి వెళ్తున్న తన పిల్లను నోట కరుచుకున్న తల్లి శునకం

గోపాల్‌పేట, మార్చి 30 : పిల్లలు రోడ్డు మీద ఆడుతున్నా.. రోడ్డుపై వాహనాలు వస్తున్నా తల్లీదండ్రులు చూసీచూడనట్లు ఉంటున్న ఈ కాలంలో తన శునకం పిల్ల రోడ్డు మీదకు వెళ్తుంటే రోడ్డుపై వాహనాలు తిరుగుతున్నాయని గమనించిన తల్లి శునకం తన పిల్ల శునకాన్ని నోటితో పట్టుకొని ఇంట్లోకి తీసుకెళ్తున్న వైనం మండల కేంద్రంలోని ఏపీజీవీబీ సమీపంలో చోటు చేసుకుంది. గమనించిన అక్కడ ఉన్న వారు, బ్యాంకు ఖాతాదారులు పిల్ల శునకంపై తల్లి శునకం చూపుతున్న ప్రేమకు ముగ్ధులైపోయారు. తల్లి ప్రేమకు ఈ చిత్రమే ఓ నిదర్శనం అని అనుకున్నారు.

ఎండీ జబ్బార్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎండీ జబ్బార్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి టౌన్, మార్చి 30 : సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్‌ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు. కొద్దిరోజులుగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎండీ.జబ్బార్‌ను శనివారం ఎమ్మెల్యే మేఘారెడ్డి పరామర్శించారు. అధైర్యపడొద్దని, అన్నివిధాలుగా అండగా ఉంటానని జబ్బార్‌కు ఎమ్మెల్యే భరోసా ఇచ్చి, మనోధైర్యం కల్పించారు. త్వరగా కోలుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆరోగ్యవంతంగా బయటికొచ్చి పోరాటం సాగించాలని అన్నారు. జబ్బార్‌కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు.

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి



ఎమ్మెల్యే జీఎంఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వడ్డెర సంఘం నాయకులు

మదనాపురం, మార్చి 30 : ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ వడ్డెర కులస్తులు శనివారం భూత్పూర్‌లో ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వడ్డె శాంతన్న, వడ్డె రాజు, వడ్డె బాలస్వామి, వడ్డె శేఖర్ పాల్గొన్నారు.

'ఎండలో బయటికి వెళ్లకూడదు'

వీపనగండ్ల, మార్చి 30 : ఎండలు విపరీతంగా ఉన్నందున ఎవరూ బయటికి వెళ్లకూడదని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఆయన ఆశ వర్కర్లతో సమావేశమయ్యారు. వడదెబ్బపై ప్రజలకు అవగాహన కల్పించాలని వారికి సూచించారు. అలాగే వడదెబ్బకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల సంఖ్య పెరిగే విధంగా చూడాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలందించాలని ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు.

కొత్తకోటలో రన్ ఫర్ జీసస్

కొత్తకోట, మార్చి 30 : పట్టణంలోని ఎంబీ సీయోను సంఘం ఆధ్వర్యంలో శనివారం క్రైస్తవులు రన్ ఫర్ జీసెస్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక చౌరస్తాలో పలువురు పాస్టర్లు మాట్లాడుతూ ప్రపంచ మానవాళి మనుగడ ప్రశాంతంగా జరగడం కోసం ఏసుక్రీస్తు బోధనలు ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రతీ ఒక్కరు ప్రేమ, క్షమ, కరుణ, దయ గుణాలు కలిగి ఉండాలన్నారు. సర్వ మానవుల కోసం ప్రాణత్యాగం చేసిన ప్రాణదాత ఏసు అన్నారు. అనంతరం వారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు మెనోసైమన్, ఇమ్మానియేల్, చంద్రశేఖర్, దయాకర్‌రావు, నాగభూషణం, జాన్, చంద్రబాబు, విజయ్, విలియమ్స్, పౌల్, ఎంబీ చర్చి చైర్మన్ ఆనంద్, భాస్కర్, ప్రియదర్శిణం, జయరాజ్, కృపయ్య, ప్రభాకర్, రత్నం, కృష్ణయ్య, నాయకులు ప్రశాంత్, బోయెజ్, మిషేక్, సుందర్‌రాజ్, నిక్సన్, నవీన్‌కుమార్ తదితరులున్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవ ప్రత్యేక పూజలు

ఖిల్లాఘణపురం, మార్చి 30 : మండలంలోని వెంకటంపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠ కూడలిలో వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య మాజీ సర్పంచ్ అరుణసురేందర్ దంపతుల ఆధ్వర్యంలో కలశ పూజ, గోపూజ, హోమం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం బొడ్రాయికి బోనాలు, కోట మైసమ్మ బోనాలు సందర్భంగా మహిళలు అందంగా అలంకరించిన బోనం కుండలతో నైవేద్యాలు సమర్పించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామంలోని మహిళలు, యువకులు ఉత్సాహంగా బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బీఎల్‌వోల సమావేశానికి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

పెబ్బేరు/పెద్దమందడి, మార్చి 30 : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి గెలుపే లక్ష్యంగా నాగర్‌కర్నూల్ పార్లమెంటు పరిధిలోని వనపర్తి నియోజకవర్గ స్థాయి బీఎల్‌వోల సమావేశానికి శనివారం పెబ్బేరు మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నాగర్‌కర్నూల్‌కు తరలివెళ్లారు. అదేవిధంగా, పార్టీ పెద్దమందడి మండల అధ్యక్షుడు సి.పెంటన్నయాదవ్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నాగర్‌కర్నూల్‌కు బయలుదేరి వెళ్లారు. ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి గట్టుమన్యం, గట్టుదయాకర్, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టురాజు తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు.